తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 188 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శుక్రవారం13 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



- ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి
- కిషన్ రెడ్డిని కలిసినప్పుడు సీఎం వెంట కాంగ్రెస్ ఎంపీలు
- వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్న ముఖ్యమంత్రి






**శాసనసభ / హైదరాబాద్ :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం కిషన్ రెడ్డిని కలిశారు.కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పారు. రేవంత్ రెడ్డికి కూడా కిషన్ రెడ్డి శాలువా కప్పారు. అనంతరం ఇరువురు కాసేపు వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో కాంగ్రెస్ ఎంపీలు కూడా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆ తర్వాత కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ కానున్నారు.

# 'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు కేంద్ర కేబినెట్ ఆమోదం

- మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
- జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్
- ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం






**ఢిల్లీ / శాసనసభ :** జమిలి ఎన్నికల(వన్ నేషన్ - వన్ ఎలెక్షన్)కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జమిలికి ఆమోదముద్ర వేసింది.ఈ పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. దేశంలో వేర్వేరుగా ఎన్నికలు జరుగుతుండటం...దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందని ఎన్డీయే ప్రభుత్వం తొలి నుంచి వాదిస్తున్న సంగతి తెలిసిందే.జమిలి ఎన్నికలకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ కమిటీ 18,626 పేజీల నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది.తొలి దశలో లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని...ఆ తరువాత 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది.

# ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



4లో

- ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సభకు వస్తారని భావిస్తున్నానన్న మంత్రి
- రైతుకు బేడీలు వేసి తీసుకువెళ్లడం సరికాదన్న మంత్రి
- అదానీ విషయంలో ఇక వివాదం వద్దని విజ్ఞప్తి

**శాసనసభ / హైదరాబాద్ :** ఈ నెల 31వ తేదీలోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సభకు వస్తారని భావిస్తున్నానన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన నేతగా సభకు వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. మేడ్చల్, రంగారెడ్డి అక్రమార్కుల చిట్టాను త్వరలో విప్పుతామని హెచ్చరించారు.లగచర్ల కేసులో అరెస్టై జైల్లో ఉన్న రైతును ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో బేడీలు వేయడం సరికాదని మంత్రి అభిప్రాయపడ్డారు. అదానీ విషయంలో ఇక వివాదం వద్దని... ఆయన ఇచ్చిన రూ.100 కోట్లను తమ ప్రభుత్వం వెనక్కి ఇచ్చిందని స్పష్టం చేశారు. హాస్టళ్లకు పెండింగ్ బిల్లులను ఈ నెల 31వ తేదీ లోగా విడుదల చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఉక్కు కర్మాగారం గురించి ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలన్నారు.

# రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి



4లో

- రేవంత్ రెడ్డి జైపూర్‌లో విందులు, వినోదాలతో జల్సాలు చేసుకుంటున్నారని విమర్శ
- గిరిజన రైతులు జైళ్లలో ప్రాణాపాయస్థితిలో ఉన్నారని ఆవేదన
- రైతుకు ఛాతినొప్పి వస్తే వైద్యం విషయంలో అలసత్వం వహించారని ఆగ్రహం

# మరో తేదీ ఇవ్వండి:

## నాగార్జున'పరువు నష్టం కేసు'లో కోర్టుకు తెలిపిన కొండా సురేఖ

- కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం కేసు
- విచారణకు హాజరు కావాలని ఇదివరకే కోర్టు సమన్లు
- వివిధ కార్యక్రమాల కారణంగా కోర్టుకు హాజరు కాలేకపోతున్నట్లు సురేఖ వెల్లడి



4లో

# జర్నలిస్ట్‌ను కొట్టింది నిజమే... అందుకు చింతిస్తున్నాను కానీ:

## మోహన్ బాబు మరో ఆడియో విడుదల

- జర్నలిస్టును కొట్టాలనుకోలేదన్న మోహన్ బాబు
- మీ ఇంట్లో ఎవరైనా దూరితే అంగీకరిస్తారా? అని ప్రశ్న
- మీడియా ప్రతినిధి తనకు తమ్ముడి లాంటివాడన్న మోహన్ బాబు
- కొట్టడం తప్పైనప్పటికీ ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలని విజ్ఞప్తి
- పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న మోహన్ బాబు



మిగతా »»4లో

# ప్రభుత్వ పాలన పట్ల 100 శాతం ప్రజలు సంతోషంగా ఉంటారనుకోవడం లేదు



- ప్రజాస్వామ్యం అంటేనే కొంత వ్యతిరేకత ఉంటుందన్న భట్టి విక్రమార్క
- 50 శాతానికి పైగా ప్రజలు పాలన పట్ల సంతృప్తికరంగా ఉన్నారన్న డిప్యూటీ సీఎం
- కేబినెట్ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి

**శాసనసభ / హైదరాబాద్ :** ప్రభుత్వ పాలన పట్ల 100 శాతం ప్రజలు సంతోషంగా ఉంటారని తాను భావించడం లేదని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాపాలన పట్ల ఎక్కువమంది ప్రజలు మాత్రం సంతోషంగా ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటేనే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందన్నారు.

మిగతా »»4లో

# మళ్లీ గెలిపిస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,100 ఇస్తాం



- సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్
- రూ.2,100 మహిళ ఖాతాలోకి నేరుగా జమ చేస్తామని వెల్లడి
- కొందరు మహిళల అభ్యర్థన మేరకు ఈ హామీ ఇచ్చినట్లు వెల్లడి

**ఢిల్లీ / శాసనసభ :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని తిరిగి గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు నెలకు రూ.2,100 ఇస్తామని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడ్డాయి. ఈ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు హామీలను ఇచ్చింది. తాజాగా మహిళలకు రూ.2,100 ఇస్తామని తెలిపింది. ఈ మొత్తాన్ని నేరుగా మహిళ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు.

మిగతా »»4లో

# పనిచేయని ధరణి పోర్టల్

- 3 రోజుల పాటు తప్పని బ్రేక్
- ధరణి పోర్టల్ సేవలకు కీలక అంతరాయం
- 16వ తేదీ ఉదయం నుంచి యథావిధిగా ఉంటుందని తెలిపిన అధికారులు




4లో

# స్ఫూర్తి

## తెలంగాణ ఎటువాయె..?

ఆటేటు వాయె
పాట ఎటువాయె
ఆటపాటల తెలంగాణ
ఎటు బాయె

ఏకీపామ్ సాదిపేడ్ గుర్రం మూడ్ నల్లింగోడ్ అద్రగోనే ఆరేకన్
ఎలాంగు సిక్కుల సిర్రా గోనె ఎటువాయె..

పెంకీసలు పేర్చి లింగోష్ ఆడిన
మారంపీట్ ఎటువాయె
బెర్రలు గీసి అర్రలు పోసి ఆడిన ఉప్పుడు బెర్రెటువాయె

గుడు గుడు కూతల బడ్డీకెటువాయె
తొక్కుడు బిల్ల కుచ్చుడు పుల్ల కోతి కొమ్మచ్చి కుంటి కిరికిచ్చి
ముక్కుడు గిచ్చి
అల్లాదుర్గం పులి జూదం
గడీ లల్లా గవ్వల పచ్చీసు ఎటువాయె

చింత బెత్తుల ఆట సీసం గోటిల ఆట ఎటువాయె

చిడతల రామాయణం సీత జడ కొప్పుల కోలాటం
ఎటువాయె
అమ్మ లక్కల చప్పట్ల బతుకమ్మ పాట ఎటుబాయే

డప్పును తరిమిన చిర్రాసిటికెన పుల్ల ఎటు పోయే
బైండ్ల జమిడీకే సింధు మద్దెల అరంభాజ ఎటువాయేసన్నాయి
పీకల డోలు దరవేటువాయే

ఎటువాయే ఎటువాయే
మారు పేర్లు పెట్టి
మేటి ఏషం గట్టి
టీవీ సెల్ ఫోన్ మరుగు మందు పెట్టి
మన గానా బజానాకు ఎసరు పెట్టి బహుళ జాతీ కంపెనీలు
గద్దలు మనదంతా దోస్క పాయె

**- భూతం ముత్యాలు రచయిత**

శాసనసభ తెలుగు దినపత్రిక

శుక్రవారం 13 డిసెంబర్ - 2024

## 14 న లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

## - నారపాక అంజి



చండూర్ డిసెంబర్ 12 (శాసనసభ న్యూస్) : డిసెంబర్ 14న డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ నల్గొండ కోర్టు ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. కావున చండూరు మండలంలోని అన్ని గ్రామాల సమస్యలు కొట్లాట, గొడవల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్,భూతగాదాలు ఉన్న కేసులు పరిష్కరించుటకు కోర్టు వారు వెసులుబాటు ప్రజలకు ఒక అవకాశం కల్పించింది. రాజీ మార్గమె రాజ మార్గం పరిష్కరించు కోవడానికి ప్రజలు దీనిని సద్వినియోగపర్చుకోవాలని, చండూరు మండల లీగల్ సర్వీస్ అథారిటీ నారపాక అంజి ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి**

**మేడిపల్లి సిపిఎం గ్రామ శాఖ మహాసభ**

**ఏకగ్రీవంగా 5 మంది శాఖ కార్యదర్శుల ఎన్నిక**

**సిపిఎం బలోపేతానికి కృషి చేయాలి**






యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 12) : గ్రామాలలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి సిపిఎం గ్రామ శాఖ మహాసభ జరిగింది. కామ్రేడ్ గడ్డం చెన్నయ్య, గడ్డం శ్రీను ప్రాంగణంలో మహాసభను నిర్వహించారు. సిపిఎం మేడిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిలుగా ఆలంపల్లి యాదయ్య, ముచ్చర్ల లాజర్, వడ్డెమోని భూషణ్, గడ్డం కుమార్, ఆలంపల్లి పెంటయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ లు హాజరయ్యారు. అనంతరం ఎర్రజెండాను గురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని ఏళ్ల నుంచి భూమి సమస్యలు పరిష్కారం కాక ధరణి చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని తెలిపారు. ఎంతోమంది పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వాలు కులాల మధ్య చిచ్చు పెడుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క సిపిఎం కార్యకర్త, నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య, గ్రామ పార్టీ సభ్యులు సింధం జంగయ్య, మడ్డి లక్ష్మయ్య, దోస బుచ్చయ్య, గడ్డం యాదయ్య, జక్కార్త వేణు, సత్యనారి, ఆలంపల్లి బుచ్చయ్య, మడ్డి లక్ష్మమ్మ, మంద మహేందర్, కానమోని యాదయ్య, ఆలంపల్లి సంజీవ, ఎండి బాశీదు తదితరులు పాల్గొన్నారు.

## 14న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**- కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి తరలిరావాలి.**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.**

ఇబ్రహీంపట్నం శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 12 : ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ గా మంకాల కరుణాకర్, పాలకవర్గ సభ్యులతో కలిసి 14 వతేది శనివారం ఉదయం 10:30 నిమిషాలకు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి నియోజికవర్గ నాయకులు, అధికారులు విచ్చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు,కాంగ్రేస్ పార్టీ కుటుంబ సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ, రైతులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయగలరని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# ఆదర్శ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు

**- ఆటల పోటీలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు, ఎంపీడీవో సుజాత.**







చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 12 : చింతపల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో సీఎం కప్ 2024 ఆటల పోటీలను గురువారం నాడు ముఖ్య అతిథులుగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, ఎంపీడీవో సుజాత, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య ఆదర్శ పాఠశాల మైదానంలో టాస్ వేసి అట్టసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్నీ,క్రీడా సంస్కృతిని పెంచుతుందని అన్నారు. క్రీడాలతో పాటు విద్యార్థులు చదువులో కూడా రాణించాలని అన్నారు. మంచి ప్రతిభ కనబరిచి మండలానికి పేరు తీసుకరావలని అన్నారు. మండలంలోని సుమారు 8 గ్రామపంచాయితి లు (క్లస్టర్) నుండి మాల్ వీటి నగర్, కుర్మేడు, కుర్మపల్లి, వింజమూరు,ఘడియ గౌరారం,వెంకటంపేట(తీదేడు), జెడ్పిహెచ్ఎస్ చింతపల్లి,చింతపల్లి ఆదర్శ పాఠశాలకు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలు ఒకరోజు జరుగ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థాయిలో ఒకరోజు పోటీలు జరిగి ముగిసాయని,మండల స్థాయిలో గురువారం జరుగుతున్నాయని ఈ పోటీలు ఖోఖో.కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతరని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి దొంతం అలివేలు సంజీవరెడ్డి, ఎంపీడీవో సుజాత, నల్లవెల్లి సదానందం,అంగిరేకుల నాగభూషణంకు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, యంపీడీవో సుజాత, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, మాజీ ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి,పీఈటిలు చంద్రయ్య,తస్లీమ్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,అభిలాష్, సురేష్, భార్గవ, స్వాతి, ఉషారాణి, సరిత,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## లేడీ డాన్ అంగూర్ బాయి అరెస్ట్



శాసనసభ /హైదరాబాద్ : మోస్ట్ వాండెడ్ గంజాయి డాన్ అంగూర్ బాయి ఎట్టకేలకు పోలీసులకు చిక్కింది. ఆపరేషన్ ధూల్‌పేట్ కింద కార్వాన్‌లో ఎక్సైజ్ పోలీసు బృందం అంగూర్ బాయ్‌ను అరెస్టు చేసింది. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించారు. ధూల్‌పేట్‌లో గంజాయి డాన్‌గా పేరున్న అంగూర్ బాయి పది కేసులలో నిందితురాలిగా ఉన్నట్లు చెప్పారు. కొంతకాలం ఆమె పోలీసుల చేతిలో చిక్కకుండా పరారీలో ఉన్నట్లు చెప్పారు. అంగూర్ బాయిపై గంజాయి అమ్మకాలకు సంబంధించి 3 కేసులు ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో, 4 కేసులు మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్లో, మరికొన్ని కేసులు ఆసిఫ్ నగర్, గౌరారం స్టేషన్లలో నమోదయ్యాయి. గతంలో కొన్ని కేసులలో ఆమె జైలుకు కూడా వెళ్ళింది. అంగూర్ బాయి కుటుంబం పై కూడా పది నుంచి 15 కేసులు ఉన్నాయి. ఈ క్రమంలో అంగూర్ బాయిను ధూల్‌పేట్‌లో గంజాయి హూల్‌సేల్, రిటేల్ అమ్మకాల్లో అనుమానితురాలిగా గుర్తించిన పోలీసులు, ఎస్టీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు గురువారం కార్వాన్ ప్రాంతంలో ఆమెను అరెస్ట్ చేశారు. ఈ అరెస్టును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## పిచార్యగడి తాండాలో 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం





జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 12 : కోహిర్, కె. ప్రసాద్ రెడ్డి స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని పిచార్యగడి తాండాలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి చదువులో రాణించి చదువుకున్న పాఠశాలకు, తల్లితండ్రులకు, గురువులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్వీర్ ,ముల్తానీ గారు,షంశీర్ ,షాకిర్ అలీ, ఉగ్గెల్లి రాములు,హర్షద్ అలీ,మొయిజ్,షోకాత్ అలీ, ముర్జల్,వినోద్,ముజమీల్,గౌసోద్దిన్ ,అడవి రెడ్డి ,అన్నన్ జావీద్,ఇనాయిత్ ,నయిమ్ ,జలీల్ హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్, మన్నన్ లో ఈనెల 14, 15 టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా మహాసభలు.




మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 12 : టి ఎస్ యు టి ఎఫ్ 6వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షుడు ఎమ్. డి. అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి తుల్జారాం ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. టి ఎస్ యు టి ఎఫ్ మహాసభ రంగారెడ్డి జిల్లా శాద్ నగర్ లోని మన్నన్ ప్రాంగణములో డిసెంబర్ 14,15. ఠాగూర్ టూర్ ఆడిటోరియం లో జరుగు తాయని తెలిపారు. ఈ రోజు ఆరుట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆరుట్ల స్కూల్ కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్ చేతులమీదుగా టి ఎస్ యుటి ఎఫ్ 6వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు వెంకట్ నర్సయ్య, మోతిలాల్, ఉపాధ్యాయులు పాపిరెడ్డి, రవికాంత్ రెడ్డి, సుమలత, గీత , ఉదయ్ చరణ్, అమితా రెడ్డి, నాగమణి, చంద్ర శేఖర్ రెడ్డి జయశ్రీ,, అమీరుద్దీన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ స్వాముల ఇరుముడి మహోత్సవం

**● చింతపల్లి స్థానిక రాజరాజేశ్వరి శివాలయంలోని హనుమాన్ మందిరం లో ప్రత్యేక పూజలు, ఇరుముడి మహోత్సవం. ● హనుమాన్ గురుస్వామి రవి.**





చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 12 : చింతపల్లి మండల కేంద్రంలోని హనుమాన్ స్వాములు కార్తీక మాసం మండలం (41 రోజులు) దీక్ష పూర్తి చేసుకుని చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రాజరాజేశ్వర శివాలయంలో గురువారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి రవి చేతుల మీదుగా ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ స్వాముల బంధు,మిత్ర వర్గం ఆలయానికి చేరుకుని ఆంజనేయ స్వాములకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వాములకు నూతన వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ గురుస్వామి రవి మాట్లాడుతూ నల్లమల లోని మద్దిమడుగు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం మరో శబరిపీఠంగా విరాజిల్లుతున్నదని అన్నారు. భక్తులు మద్దిమడుగు ఆంజనేయ స్వామిని పిలిస్తే పలికే దైవంగా ఆరాధిస్తారని ఆయన అన్నారు.. 1992లో కార్తీకమాసం సందర్భంగా మద్దిమడుగు పీఠాధిపతి జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో 12మందితో మొదటిసారి హనుమాన్ మాలధారణతో దీక్ష మొదలు పెట్టారని ఆయన తెలిపారు. అప్పటినుండి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మాలధారణ స్వాముల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. జయరాంస్వామి వారి శిష్యులు గురుస్వాములైన వారు గ్రామాలు, పట్టణాల్లో మాలలు వేయడం జరుగుతున్నదని తెలిపారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, హైదరాబాద్ తదితర ఉమ్మడి జిల్లాల పరిధిలో స్వాములు పెద్ద ఎత్తున మాలధారణ చేపట్టి కఠినమైన దీక్ష కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి రవి, హనుమాన్ స్వాములు సిహెచ్ వెంకటేష్, హరికృష్ణ (కిట్టు), కె.పరమేష్, రమేష్,సాంబయ్య, మల్లేష్, శివ, కొంగలి రాము, ఆంజనేయులు తదితరులు ఇరుముడిని స్వీకరించి "జై వీర హనుమాన్" అంటూ మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానానికి బయలుదేరారు.

## అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చకు రావాలి: పొన్నం



శాసనసభ / హైదరాబాద్ : అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి సభ్యుడు సభ విలువను కాపాడాలని, ప్రజాస్వామ్యయుతంగా చర్చకు రావాలన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం వేదికగా రెండు రోజుల పాటు జరిగిన ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతులు ముగిశాయి. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ... ఈరోజుతో శిక్షణా తరగతులు ముగిశాయన్నారు. తెలంగాణ మూడో శాసన సభకు ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శాసనసభా వ్యవహారాల శాఖ రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించిందన్నారు. శాసనసభ, మండలిలో సమర్థవంతంగా ప్రజల అంశాలు చర్చకు రావాలన్నారు. ప్రజల కోసం ఏం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ఏర్పడ్డాయో అది నెరవేరే విధంగా సభ్యులంతా సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య విలువలకు శాసనసభ వేదిక అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## కాంగ్రెస్‌ను చంపేయాలని చూస్తున్నారా..? పార్టీ నాయకత్వంపై కోపంతో ఊగిపోయిన జగ్గారెడ్డి



శాసనసభ / హైదరాబాద్ : ముక్కుసూటిగా మాట్లాడుతూ..సొంత పార్టీ నాయకత్వాన్ని కూడా ఏమాత్రం భయపడకుండా బహిరంగం గానే కడిగేస్తూ.. నాయకులను మీడియా ముందే దులిపేస్తూ.. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ..తరచూ వార్తల్లో నిలిచే కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.. మరోసారి తన కోపాన్ని వెల్లగక్కారు. సొంత పార్టీ నాయకత్వాన్నే నిలదీశారు. ఏఐసీసీ నాయకులను నిలబెట్టి కడిగేశారు. ముఖ్యంగా.. ఏఐసీసీ కార్యదర్శి విష్ణుతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీప్‌దాస్ మున్షిపై తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. అసలు.. తెలంగాణకే పని చేస్తున్నారా.. లేదా వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా అంటూ ఏమాత్రం ఆశలేకుండా గాలి తీసేసినట్టు సమాచారం.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని చంపేసేలా కొందరు ఇంఛార్జులు పని చేస్తున్నారంటూ జగ్గారెడ్డి తీవ్ర అసహనానికి గురైనట్టు తెలుస్తోంది. అయితే.. నిన్న రాత్రి ఓ ఫంక్షన్‌కు హాజరైన జగ్గారెడ్డి.. అక్కడ ఏఐసీసీ కార్యదర్శి విష్ణుని కలవగా.. ఆయనను గట్టిగానే నిలదీసినట్టు సమాచారం. మెదక్ జిల్లా కూడా నేనే చూస్తున్నా అని చెప్పి ఎక్కడికి వెళ్లావని.. విష్ణును నిలదీసినట్టు తెలుస్తోంది. అసలు ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్నారా లేక వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా అంటూ ప్రశ్నించినట్టు సమాచారం. రాష్ట్రవ్యవహారాల ఇంఛార్జ్ దీప్ దాస్ మున్షీ కూడా తెలంగాణకే పని చేస్తున్నారా లేక ఆమె కూడా వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా అంటూ కోపాన్ని వెళ్లగక్కినట్టు తెలుస్తోంది."అధికారంలో ఉన్న రాష్ట్రంలో పార్టీ ఎలా ఉండాలో మీకు తెలుసా.. అసలు మీరు ఏం చేస్తున్నారో అర్థమవుతోందా..? అంటూ జగ్గారెడ్డి ఫైర్ అయినట్టు సమాచారం. పార్టీలో కొందరికి పదవులు కట్టబెట్టటంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న జగ్గారెడ్డి.. సీనియర్ నాయకులమైన తమను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. కొత్త వాళ్లకు ప్రాధాన్యత ఇచ్చే విషయం.. ఫైనల్ అయ్యే వరకు తమకు సమాచారం ఇవ్వరా.. అంటూ ప్రశ్నించినట్టు సమాచారం. పార్టీ కోసం పనిచేసిన వారిని.. ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని ఎవరు పట్టించుకోవాలని అడిగినట్టు తెలుస్తోంది.కాగా.. జగ్గారెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా సంచలంగా మారాయి. అటు పార్టీలోనూ సరికొత్త చర్చను తెరపైకి తీసుకొచ్చాయి. అయితే.. జగ్గారెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయటం ఇదేమీ మొదటిసారికాదు. గతంలోనూ చాలాసార్లు అధిష్ఠానంపై తన అసంతృప్తిని బహిరంగంగానే జగ్గారెడ్డి బయటపెట్టారు. అయితే.. ఇన్ని రోజులు రాష్ట్ర నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ, ఎండగడుతూ ఉండే జగ్గారెడ్డి ఈసారి.. ఏఐసీసీ నాయకులను నిలదీయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మరి.. జగ్గారెడ్డి వ్యవహారంపై కొత్త టీపీసీసీ అధ్యక్షుడు, సౌమ్యుడు.. మహేష్ కుమార్ గౌడ్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## సంక్షేమ గృహాలు, పాఠశాలల్లో డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు

### - జిల్లాలో 57 రెసిడెన్షియల్స్, 99 సంక్షేమ హాస్టల్స్ లో పండుగ వాతావరణం లో కార్యక్రమం జరపాలి.

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 12 : సంక్షేమ గృహాలు పాఠశాలలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమమును పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జూమ్‌మీటింగ్ ద్వారా సంబంధిత అధికారుల తో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతంపెంచిందని,డైట్ చార్జీల పెంపు ప్రారంభో త్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్రమాన్ని ఈనెల 14న శనివారం నాడు జిల్లాలో గల 57 రెసిడెన్షియల్ పాఠశాలల్లో, 99 సంక్షేమ హాస్టల్స్ లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు అధికారులు తగిన ఏర్పాట్లను ముందుగానే చేయాలనిజిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు పంచాయతీ అధికారులు, జిల్లా స్థాయి స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షి ంచాలన్నారు. హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల పరిసరాలను,తరగతి గదులను, మరుగుదొడ్లను, పరిశుభ్రంగా ఉంచాలన్నారు.తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా హాస్టల్ వార్డెన్స్, పాఠశాల ప్రిన్సిపల్స్, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు,సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులను కూడా కలిసి భోజనం చేసే విధంగా, అందుకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని,విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు డైట్ చార్జీల పెంపు కార్యక్రమం జరగాలని, తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుట కు కృషి చేస్తుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రతి హాస్టల్ కి ఒక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరగకుం డా ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. అధికారులందరు సమన్వ యంతో పని చేసి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, హాస్టల్ వార్డెన్స్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల పథకంద్వార అర్హులైన వారికి లబ్ధి చేకూరేందుకు మొబైల్ యాప్ సర్వే పై జూమ్ సమావేశం

### - జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 12 : ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేపై సంబంధిత అధికారులతో జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో స్వంత స్థలం కలిగి ఉన్న వారిని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రజాపాలనలో జిల్లాలో 3 లక్షల 75 వేల1300 దరఖస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, వర్డ్ అధికారితో పాటు ఇతర అధికారులను కూడా నియమించడం జరిగిందని,ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలిన కార్యక్రమాన్ని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇండ్ల నిర్మాణానికి బేస్మెంట్ స్థాయిలో కొంత, రూఫ్ లెవెల్ లో కొంత మొత్తంగా ప్రతి ఒక ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా స్థలంలేని నిరుపేదలకు కూడా రెండవ దశలో ఇండ్ల నిర్మాణానికి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మండల స్థాయి నుండి ఇద్దరు చొప్పున,మున్సిపాలిటీల నుండి నలుగురు చొప్పున ఎంపిక చేసి మాస్టర్ ట్రైనర్ల చేత శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగినకుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఒక ప్రణాళికా పరంగా నిర్వహించాలని అన్నరు. సర్వే నమోదులో ఏదైన సమస్యలు వస్తే, నివృత్తి చేయడానికి ప్రతి మండలంలో, మున్సిపాలిటీ పరిధిలో కంట్రోల్ రూములను, అదే విధంగా కలెక్టరేట్‌లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సందేహాలను నివృత్తి చేస్తారని అన్నారు. ఈ నెల 16 వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం



అవుతుందని అన్నారు.సర్వే నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఈ నెల 15, 16వ తేదీలలో గ్రూప్–II పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందుగానే కేంద్రాలకు వెళ్ళి ఏర్పాట్లను చూడాలని అన్నారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ అధికారులు,చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించా లని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా స్పెషల్ అధికారులు, హౌసింగ్ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చిల్లపల్లి గ్రామానికి ఫ్రెండ్లీ ఉమెన్ కేటగిరిలో అవార్డు దక్కడం గర్వకారణం



శాసనసభ /హైదరాబాద్ : పెద్దపల్లి జిల్లా మంథని అయ్యప్పస్వామి, దత్తాత్రేయ స్వామి దేవాలయాలలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి అయ్యప్ప స్వాములు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామానికి జాతీయ అవార్డు దక్కడంతో ఆ గ్రామ మహిళ సంఘ అధ్యక్షురాలును శాలువాలతో మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశస్థాయిలో మహిళలు గౌరవించే విధంగా మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి ఫ్రెండ్లీ ఉమెన్ కేటగిరిలో అవార్డు దక్కడం గర్వకారణం అని అన్నారు.గ్రామంలోని మహిళలు ఆర్థిక ప్రణాళికతో మహిళా సంఘాల ద్వారా రుణాలను పొంది వ్యాపారం వాణిజ్యం చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తూ, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు పోతున్నారని కొనియాడారు. గ్రామ మహిళలు వారి కాళ్లపై వారు నిలబడదు నలుగురికి ఉపాధి చూపిస్తూ భారతదేశంలో ఉన్న మహిళలకు గర్వకారణంగా నిలిచారని అన్నారు. గ్రామ పెద్దల సహకారంతో స్వశక్తి సంఘాలను నడుపుతూ ఆర్థిక లావాదేవీలను చేస్తూ మహిళా మణులందరికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## చింతపల్లి శివాలయంలో భక్తిశ్రద్ధలతో శివ స్వాముల జ్యోతిర్ముడి మహోత్సవం

### - జ్యోతిర్ముడి కట్టుకొని శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు.

చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 12 : చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం లో గురువారం నాడు "ఓం నమశ్శివాయ" అనే శివనామస్మరణతో శివాలయం మార్గం రోగిపోయింది. శివ స్వామి శేఖర్ గురు స్వామి ఆధ్వర్యంలో కార్తీకమాసంలో శివదీక్ష తీసుకొని కొనసాగించిన శివ స్వాములకు గురువారం నాడు స్థానిక శివాలయంలో అంగరంగ వైభవంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శివ స్వాములు శేఖర్ గురుస్వామితో జ్యోతిర్ముడి కట్టించుకోవడం జరిగింది. శివ స్వాముల వారి వారి బంధుమిత్రులు శివాలయానికి హాజరై గురు స్వామి సమక్షంలో బియ్యం,అభిషేక వస్తువులు జ్యోతిర్ముడిలోకి పోయడం జరిగింది. ఈ సందర్భంగా కదారి శ్రీను, నల్ల శంకర్ శివస్వాములు మాట్లాడుతూ శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో గురు స్వామి సమక్షంలో నియమంతో మాలలు వేసుకొని చన్నీటి స్నానాలతో ఏకభుక్తం భుజిస్తూ నేలపై పండుకొని 41 రోజులు నిష్ఠతో దీక్ష చేయించిన శేఖర్ గురు స్వామి, ముఖ్యంగా మాకు దేవాలయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన నిత్య పూజారి



భాస్కర్ శర్మకు పాదాభివందనాలు చేసుకొని శ్రీశైల భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి సన్నిధికి వెళ్లి జ్యోతిర్ముడి అప్పచెప్పుటకు బయలుదేరుతున్నామని ఆ శివపార్వతులు నిత్య పూజారి, మాతో నిష్టగా పూజలు చేయించిన గురుస్వాములను మమ్ముల, మా కుటుంబాలనే కాకుండా చింతపల్లి గ్రామ, మండల ప్రజలను అష్టఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లుజీవించాలని కోరుకుంటూ శ్రీశైలం బయలుదేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గురుస్వామి శివ స్వాములు



చెనమోని వెంకటేష్, సైదులు, కదారి శ్రీను, నల్ల శంకర్, ఎస్ రమేష్, శివ, ఎం .రమేష్, ఎస్ శివ, ప్రవీణ్, ఏ .అశోక్, సురేందర్, పోలే గణేష్, జి .శివ, జె .రమేష్, జె.మనీష్ కుమార్ తదితరులు జ్యోతిరుముడి కట్టుకున్న వారిలో ఉన్నారు. గ్రామంలోని భక్తులు, శివ స్వాముల యొక్క బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో జ్యోతిర్ముడి కార్యక్రమాన్ని తిలకించి, ఆనందించిన అనంతరం తీర్థ ప్రసాదాలు గైకొని శివస్వాములను శ్రీశైల మహా క్షేత్రానికి సాగనంపడం జరిగినది.

## ఆర్బీఐ నివేదికతో నిజాలు బయటపడ్డాయి.. అబద్దాలు తేలిపోయాయి..



శాసనసభ /హైదరాబాద్ : నిన్న ఆర్బీఐ ఇచ్చిన నివేదికతో నిజాలు బయటపడ్డాయి. అబద్ధాలు తేలిపోయాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష రావు అన్నారు.ఇవాళ ఆయన సిద్ధిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. అబద్ధాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అవే అబద్ధాలను ప్రచారం చేస్తూ కాలం గడుపుతుందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తే నిజం నిప్పులాంటిది నిజం నిలకడ మీద తెలుస్తుందన్నారు. పదేళ్ల మా పాలనపై కాంగ్రెస్ మంత్రులు, సీఎం రేవంత్ చేస్తున్న దుష్ప్రచారం అంతా తప్పని తేలిపోయిందని ఆయన అన్నారు. పదేళ్లలో ప్రతి రంగాన్ని కేసీఆర్ అభివృద్ధి పరిచారని RBI గణాంకాలు చెబుతున్నాయని, పదేళ్లలో తెలంగాణ అభివృద్ధి రికార్డు సృష్టించిందన్నారు హరీష్ రావు. తెలంగాణ దివాలా రాష్ట్రం కాదు దివ్యంగా వెలుగుతున్న రాష్టమని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అప్పుల రాష్టం అని ప్రచారం చేసిందని మండిపడ్డారు హరీష్ రావు.సీఎం లేని దివాలాని ప్రచారం చేసి మాపై బురద జల్లేందుకు ప్రయత్నించి ఆయనే బురద జల్లుకున్నారని, 7 లక్షల కోట్ల అప్పు అని ప్రచారం కాంగ్రెస్ మంత్రులు పదే పదే గోబెల్స్ చేశారన్నారు. 2014, 15 ఏడాది ముందే 72, 658 కోట్ల అప్పుని తెలంగాణకి గత కాంగ్రెస్ ప్రభుత్వం మా ప్రభుత్వానికి అప్పుగా ఇచ్చిందని, 2024 డిసెంబర్ 7 నుంచి మార్చి 2024 వరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 15 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. రెండు కలిపితే ఒక లక్ష 6 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అప్పు చేసిందని, పదేళ్ల RBI హయాంలో 3, 22, 499 కోట్ల రూపాయల అప్పు మాత్రమే మేము చేశామన్నారు హరీష్ రావు.ఈ విషయాన్ని స్వయంగా RBI వెల్లడించిందని,ఇప్పటికైనా విషప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు మానుకోవాలన్నారు.

## అపరిష్కృతంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### - అన్ని మోడల్ స్కూళ్లలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన.

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 : గత దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పి ఎం టి ఏ –టి. ఎస్ రాష్ట్ర సంఘం దశలవారీగా నిరసన కార్యక్రమాలు తెలపాలని ఇచ్చిన పిలుపుమేరకు మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందము నల్ల బ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భగా స్పందిస్తూ ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి మోడల్ స్కూల్ లను విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఒకే నోటిఫికేషన్ కింద ఎన్నిక కాబడి, తగిన మెరిట్ అర్హత ఉన్నప్పటికీ అడ్మినిస్ట్రేటివ్ కారణాల




వల్ల దశల వారీగా నియామకాలు చేపట్టడం వల్ల జరిగిన నష్టాన్ని నోషనల్ సర్వీస్ కల్పించుట ద్వార న్యాయం చేయాలని ,చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రమోషన్లు చేపట్టాలని కోరారు. ఈ సమస్యలు దశాబ్ద కాలంగా పరిష్కారం కానందున నేడు ప్రజాపాలనలో పరిష్కారం కోసం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి సానుకూల పరిష్కారం లభించే వరకు పిఎం టి ఏ –టి ఎస్ సంఘం ప్రకటించిన నిరసన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయని గున్ గల్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తెలపడం జరిగింది. ఈ సంద్భంగా ప్రవీణ్, రాంచందర్ జీ,మోదాల యాదగిరి, శేఖర్ రెడ్డి, వేణు, చంద్రశేఖర్, వెంకటేష్, ఆంజనేయులు,ఉపేందర్,గిరిజా కుమారి,శిరీష రెడ్డి,కళ్యాణి,నీల, పుష్ప, రాజశ్రీ, సుశీల,విజయ,తదితరులు పాల్గొన్నారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక



## భూ గర్భ గనిలోకి బుంగ..లక్ష గ్యాలన్ల నీరు



**శాసనసభ / హైదరాబాద్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని కొండాపురం మైన్ లోకి బుంగపడి లక్షల గ్యాలన్ల నీరు చేరుకుంది. దీంతో మైన్ ని మూసివేసి నీటిని తోడే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు.పలు ప్రాంతాలనుంచి సింగరేణి రెస్క్యూ టీం లను రప్పించారు. ఈనెల ఆరవ తేదీ రాత్రి ఒక్కసారిగా బొగ్గు తవ్వకాలు చేపడు తుండగా 1.8 కిలోమీటర్ల లోపల ఉన్న బొగ్గు బ్లాక్ లో బుంగ పడింది . భారీ శబ్దాలతో నీరు ఉబికి రావడంతో ఆందోళనకు గురైన కార్మికులు మైన్ ఇన్చార్జిలు హుటాహుటిన మిషన్ లని పైకి తీసుకుని వచ్చి ప్రాణాలను రక్షించు కున్నారు.అయితే ఈ నెల నాలుగో తేదీన ములుగు ఏరియాలో భూప్రకంపనలు ఏర్పడగా దాని ప్రభావం వల్లనే ఇక్కడ కూడా బుంగ పడి ..ఉండవచ్చని అంచనా వేస్తున్నారు కానీ సింగరేణి అధికారులు మాత్రం దీనిని నిరాకరిస్తున్నారు. కాగా ఆరవ తేదీ రాత్రి 42వ బ్లాక్ వద్ద బుంగపడి వరదరాగా అది ప్రస్తుతం 36వ బ్లాకు వద్ద వరకు చేరుకుంది నీరు పైకి భారీగా చేరుతుంది. దీంతో బొగ్గు ఉత్పత్తి బొగ్గు వెలికితీత నిలిపివేసి నీటిని పైకి తోడే కార్యక్రమాన్ని చేపట్టారు .అయితే ఎంతకీ నీరు మాత్రం తగ్గటం లేదు. ఈ నెలాఖరు వరకు ఇదే పరిస్థితి కొనసాగా వచ్చని అంచనా వేస్తున్నారు.

## పార్లమెంట్‌లో ఏం జరగబోతోంది..? ఎంపీలకు " త్రీ లైన్ విప్" జారీ చేసిన బీజేపీ, కాంగ్రెస్..

**శాసనసభ / హైదరాబాద్ :** " వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు"కి గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశాల్లోనే బిల్లుని పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇదిలా ఉంటే, డిసెంబర్ 13-14 తేదీల్లో పార్లమెంట్ సమావేశాలకు తప్పకుండా హాజరుకావాలని బీజేపీ తన ఎంపీలకు "త్రీ లైన్ విప్" జారీ చేసింది. ఉభయసభల్లో ముఖ్యమైన చర్చలకు హాజరుకావాలని కోరింది. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేబినెట్ "వన్ నేషన్-వన్ ఎలక్షన్" బిల్లుని ఆమోదించిన తర్వాత ఇది జరిగింది.మరోవైపు కాంగ్రెస్ కూడా తన ఎంపీలకు "త్రీ లైన్ విప్" జారీ చేసింది. డిసెంబర్ 13-14 తేదీల్లో సభకు తప్పకుండా హాజరవ్వాలని కోరింది. ఈ రెండు రోజుల్లో భారత రాజ్యాంగంపై చర్చ జరగనుంది. డిసెంబర్ 13-14న లోక్‌సభలో, డిసెంబర్ 16-17 వరకు రాజ్యసభలో చర్చ ఉండనుంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో చర్చ ప్రారంభించే అవకాశం ఉంది. లోక్‌సభలో బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంట్‌లోని ఉభయసభల్లో చర్చలో పాల్గొనే అవకాశం ఉంది. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో సభానాయకుడిగా ఉండగా, రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో డిప్యూటీ లీడర్‌గా ఉన్నారు. డిసెంబర్ 14న లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చకు ప్రధాని



నరేంద్రమోడీ సమాధానం ఇస్తారని విశ్వసనీయ సమాచారం.మరోవైపు "వన్ నేషన్ వన్ ఎలక్షన్" బిల్లుని ప్రవేశపెట్టే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫారసుల్ని కేంద్రమంత్రి వర్గం ఆమోదించింది. ఈ రోజు బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏక కాలంలో 100 రోజులు వ్యవధిలో పట్టణ-పంచాయతీ ఎన్నికలతో సహా రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు ఎన్నికలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేబినెట్ ఆమోదం తర్వాత ఈ బిల్లుని పీఎం మోడీ ప్రశంసించారు.ఇది భారత ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే దిశగా ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు.

## ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం కిషన్ రెడ్డిని కలిశారు.కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పారు. రేవంత్ రెడ్డికి కూడా కిషన్ రెడ్డి శాలువా కప్పారు.అనంతరం ఇరువురు కాసేపు వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో కాంగ్రెస్ ఎంపీలు కూడా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆ తర్వాత కేంద్ర రోడ్డు రవాణా,రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ కానున్నారు.

## ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చకు రావాలి: పొన్నం అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి సభ్యుడు సభ విలువను కాపాడాలని, ప్రజాస్వామ్యయుతంగా చర్చకు రావాలన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం వేదికగా రెండు రోజుల పాటు జరిగిన ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతులు ముగిశాయి.అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ... ఈరోజుతో శిక్షణా తరగతులు ముగిశాయన్నారు. తెలంగాణ మూడో శాసన సభకు ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శాసనసభా వ్యవహారాల శాఖ రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించిందన్నారు. శాసనసభ, మండలిలో సమర్థవంతంగా ప్రజల అంశాలు చర్చకు రావాలన్నారు.ప్రజల కోసం ఏం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ఏర్పడ్డాయో అది నెరవేరే విధంగా సభ్యులంతా సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య విలువలకు శాసనసభ వేదిక అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## రైతు ఈర్యా నాయక్‌కి బేడీల కేసు విచారణలో సంచలన విషయాలు



**శాసనసభ / హైదరాబాద్ :** రైతు ఈర్యా నాయక్‌కి బేడీల కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సంగారెడ్డి సెంట్రల్ జైలు సిబ్బంది తప్పిదం వల్లే రైతుకు బేడీలు వేసినట్లు తెలుస్తోంది.వికారాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వకుండా సైబరాబాద్ పోలీసులకు జైలు అధికారులు సమాచారమిచ్చినట్లు విచారణ తేలింది. జైలు రికార్డులో ఈర్యా నాయక్ లగచర్ల కేసులో నిందితుడిగా కాకుండా బాలానగర్ లోని ఓ కేసులో నిందితుడిగా ఉన్నట్టు జైలు సిబ్బంది పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం A2 సురేష్ జైల్లో వ్యవహరించిన తీరుతో అనుమానం మరింత పెరిగింది. 9 గంటల ప్రాంతంలో ఎవరితోనో సురేష్ ఫోన్ మాట్లాడినట్లు తెలుస్తోంది. ఈర్యాకి గుండె నొప్పి ఉంది లాయర్లు, మీడియాకి సమాచారం ఇస్తే గంటలో బెయిల్ వస్తుందని ఫోన్ లో సురేష్ చెప్పినట్లు,, సురేష్ ఎవరితో మాట్లాడరన్న దానిపై ఆరా తీస్తున్నారు అధికారులు. ఈర్యా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు ఐజీ సత్యానారాయణ.

## మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ అరెస్ట్..

**శాసనసభ / హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లా తాండూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, సత్యవతి రాథోడ్‌లను అరెస్ట్ చేశారు పోలీసులు.ఎస్టీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను పరామర్శించ డానికి వెళ్తున్న సబిత, సత్యవతి రాథోడ్‌లను పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులు మాజీ మంత్రులను అదుపులో తీసుకున్నారు. మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి లను అరెస్టు చేసి హైదరాబాద్ కు తరలిస్తున్నారు.తాండూర్ గిరిజన సంక్షేమ పాఠశాల ఫుడ్ పాయిజన్ ఘటన తెలిసిందే. అయితే విద్యార్థులను పరామర్శించేందుకు ఇవాళ బీఆర్ఎస్ నాయకులు బయలుదేరి వెళ్ళారు. బీఆర్ఎస్ నేతలు వస్తున్నారనే వార్తతో పోలీసులు అలర్ట్ అయ్యారు. తాండూరు వసతి గృహం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వసతి గృహం లోపలికి బీఆర్ఎస్ నాయకులను అనుమతించలేదు. దీంతో గేటు ముందు బీఆర్ఎస్ నాయకుల బైఠాయించి నిరసన తెలిపారు.మాజీ మంత్రులు మాట్లాడుతూ.. విద్యార్థుల ను వసతి గృహంలోనే ఉంచి చికిత్స అందించడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఒకరిద్దరి విద్యార్థులకు మాత్రమే అస్వస్థతకు గురి అయ్యారని అధికారులు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాండూర్ గిరిజన సంక్షేమ పాఠశాల ఫుడ్ పాయిజన్ ఆగ్రహం వ్యక్తం



చేశారు.ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన అని ప్రశ్నించారు. వసతి గృహంలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించడానికి వస్తున్న బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సరైనది కాదన్నారు. విద్యార్థుల ప్రాణాలు కాపాడుతున్నారా?వారిని చంపుతున్నారా? అని మండిపడ్డారు. కలెక్టర్ అబద్ధాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల దౌర్జన్యం కొనసాగుతుందని అన్నారు. 50కి పైగా బ్లడ్ శాంపిల్స్ బయటినుంచి ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. విద్యార్థులను హాస్టల్లో ఉంచి ఎందుకు వైద్యం చేస్తున్నారని మండిపడ్డారు. కలెక్టర్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకుల నినాదాలు చేశారు. వెంటనే అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆస్పత్రులకు తరలించి, మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ గెలిపిస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,100 ఇస్తాం

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని తిరిగి గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు నెలకు రూ.2,100 ఇస్తామని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడ్డాయి. ఈ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు హామీలను ఇచ్చింది. తాజాగా మహిళలకు రూ.2,100 ఇస్తామని తెలిపింది. ఈ మొత్తాన్ని నేరుగా మహిళ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి అతిశీతో కలిసి అరవింద్ కేజ్రీవాల్ నేడు ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి మహిళకు రూ.1,000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చామని, అయితే కొంతమంది మహిళలు తన వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా ఈ మొత్తం సరిపోదని చెబుతున్నారని తెలిపారు. వారి అభ్యర్థన మేరకు పద్దెనిమిదేళ్లు నిండిన మహిళలకు రెండింతల కంటే ఎక్కువ పెంచినట్లు తెలిపారు.

### ప్రభుత్వ పాలన పట్ల 100 శాతం ప్రజలు సంతోషంగా ఉంటారనుకోవడం లేదు: భట్టి విక్రమార్క

తమ ఏడాది పాలనపై రాష్ట్రంలోని 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు.ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఆక్రమణలను ఆపేందుకే హైడ్రా అన్నారు. హైడ్రాకు పేద, ధనిక అనే తేడా ఉండదన్నారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదన్నారు. మంత్రివర్గ విస్తరణపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి

లగచర్ల గిరిజన రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా తీసుకొని విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జైపూర్‌లో విందులు, వినోదాలతో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారని... ఇక్కడ రైతులకు బేడీలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల కేసులో నిందితుడు, రైతు ఈర్యా నాయక్‌ను ఛాతినొప్పి రావడంతో అతనిని సంగారెడ్డి జైలు నుంచి ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో అతని చేతికి బేడీలు వేశారు.ఈ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన రైతులు జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి నిజంగానే హృదయం ఉంటే, గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే రైతులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు బేడీలు వేయడమంటే రేవంత్ రెడ్డి క్రూరమనస్తత్వానికి నిదర్శనమన్నారు. రైతుకు ఛాతినొప్పి వస్తే వైద్య సాయం అందించడంలో అలసత్వం చూపారని మండిపడ్డారు.ఈర్యా నాయక్‌తో పాటు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా బాగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తమ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నారు. గుండెపోటు వచ్చిన రైతును ప్రభుత్వం స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకు రావాల్సి ఉండగా బేడీలు వేసి తీసుకురావడం శోచనీయమన్నారు.

## సారంగాపూర్ కేజీబీవీలో విద్యార్థినిలకు అస్వస్థత హాస్పిటల్ కు తరలింపు

**శాసనసభ / హైదరాబాద్ :** సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా బాలికల గురుకుల పాఠశాలలో 6 గురు విద్యార్థినీలు అశ్వస్థకు గురి అయ్యారు. సిబ్బంది బాలికలను చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ మాత శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారని ఎంఈఓ కిషోర్ తెలిపారు. ఎంఈఓ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి చలి తీవ్రత ఎక్కువ ఉండడంతో చేతులకు తిమ్మిర్లు రావడంతో వణుకుతో అస్వస్థతకు గురయ్యారని అన్నారు.బుధవారం ఉదయం 6 గంటల సమయంలో



స్నానాలకు వేడి నీళ్లు అందరికి సరిపోకపోవడంతో కొందరు బాలికలు చల్లటి నీళ్లు స్నానం చేయడంతో చలి తీవ్రత తోడు కావడతో బాలికలు అస్వస్థకు గురి అయ్యారని అన్నారు. ఉదయం పూట టిఫిన్లకు వాడిన నూనెనే వాడుతున్నట్టు తల్లిదండ్రుల నుండి సమాచారం. జిల్లా విధ్యాధికారి రాము కస్తూరిభా పాఠశాలను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ బాలికలకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు.

### మరో తేదీ ఇవ్వండి: నాగార్జున 'పరువు నష్టం కేసు'లో కోర్టుకు తెలిపిన కొండా సురేఖ

సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో తాను కోర్టుకు హాజరుకాలేకపోతున్నానని, మరో తేదీ ఇవ్వాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ కోర్టును కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను వాయిదా వేసింది.తనపై చేసిన వ్యాఖ్యలకు గాను నాగార్జున మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో మంత్రికి ఇదివరకే కోర్టు సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది.అయితే మంత్రిగా వివిధ కార్యక్రమాల కారణంగా సురేఖ విచారణకు హాజరు కాలేకపోతున్నారని ఆమె తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరో తేదీ ఇస్తే హాజరవుతారని కోర్టుకు తెలిపారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

## జర్నలిస్ట్‌ను కొట్టింది నిజమే... అందుకు చింతిస్తున్నాను కానీ

నేను మీడియా ప్రతినిధిని కొట్టిన మాట నిజమే... కానీ ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలని, అయినప్పటికీ అలా కొట్టినందుకు చింతిస్తున్నానని సినీ నటుడు మోహన్ బాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఆసుపత్రి నుంచి విడుదలయ్యాక వెల్లడించారు. ఈ మేరకు 11 నిమిషాల నిడివి గల వీడియోను విడుదల చేశారు.

**జర్నలిస్టును కొట్టాలనుకోలేదు... చింతిస్తున్నా**

జర్నలిస్ట్‌ను కొట్టాలని తాను దైవసాక్షిగా అనుకోలేదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. కుటుంబ సమస్యల్లో ఎవరైనా జోక్యం చేసుకోవచ్చా? అని ప్రశ్నించారు. ప్రజలు, రాజకీయ నాయకులు దీనిపై ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తన ఇంట్లోకి దూసుకొచ్చేవారు జర్నలిస్టులా? కాదా? తనకు తెలియదని వ్యాఖ్యానించారు. మీడియాను అడ్డు పెట్టుకొని తనపై దాడి జరగవచ్చని భావించానన్నారు. జరిగిన ఘటనకు మనస్ఫూర్తిగా చింతిస్తున్నట్లు తెలిపారు. తాను కొట్టడం తప్పే కావొచ్చు... కానీ ఏ సందర్భంలో అలా చేశానో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు.మీ ఇంట్లో ఎవరైనా దూరితే... మీ ఏకాగ్రతను భగ్నం చేస్తే అంగీకరిస్తారా?... న్యాయాధిపతులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, వ్యాపారస్తులు, మీడియా ప్రతినిధులు దీనిపై ఆలోచించాలన్నారు. నేను కొట్టిన దెబ్బ అతనికి తగిలిందన్నారు. అందుకు బాధపడుతున్నానని... ఆ మీడియా ప్రతినిధి తనకు తమ్ముడి లాంటి వాడన్నారు. మీడియా ప్రతినిధి భార్యాబిడ్డల గురించి తాను ఆలోచించానని... కానీ తన గురించి ఎవరూ ఆలోచించలేదన్నారు. తాను సినిమాల్లో నటిస్తానని... నిజజీవితంలో మాత్రం నటించాల్సిన అవసరం లేదన్నారు.మీకు టీవీలు ఉన్నాయి... మాకు టీవీలు (చానళ్లు) లేవు... రేపు నేను కూడా టీవీని పెట్టవచ్చు... అది కాదు గొప్ప... కానీ మీడియా ప్రతినిధి మనసును గాయపర్చినందుకు చింతిస్తున్నానన్నారు. మనసును గాయపెట్టాక చింతించి లాభం ఏమిటని ఎవరైనా అడిగితే ఇక నేనేం చేయను... మీరు చేసిందేమిటని ప్రశ్నించారు. మళ్లీ మళ్లీ చెబుతున్నాను... అసలు అతను నిజంగా జర్నలిస్టా? కాదా? అని నాకు ఎలా తెలుస్తుంది? అని ప్రశ్నించారు. కొట్టడం తప్పైనప్పటికీ ఏ సందర్భంలో కొట్టానో చూడాలన్నారు. కానీ మీరు ఈ విషయాలు చెప్పడం లేదన్నారు. పైన భగవంతుడు చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. **పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు** .పోలీసులు అంటే తనకు ఇష్టమని, ప్రజలను కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. తన విశ్వవిద్యాలయం నుంచి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారన్నారు. వారికి తన విద్యాసంస్థల నుంచి న్యాయం, ధర్మం నేర్పించానన్నారు. తన విద్యాసంస్థల నుంచి వెళ్ళి ఉద్యోగం చేస్తున్న వారు న్యాయంగా ఉన్నారని, కానీ ఇక్కడ మాత్రం పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.నేను చేసింది న్యాయమా? అన్యాయమా? ప్రజలే ఆలోచించాలన్నారు.నా ఇంటికి తలుపులు బద్దలు కొట్టి రావడం న్యాయమా? అని అడిగారు.తనకు ఉన్న ధైర్యం ఒకటేనని... నీతిగా, ధర్మంగా బతకాలన్నదే తన ఆలోచన అన్నారు. గేటు బయట అసభ్యకరంగా ప్రవర్తించి, దాడి చేస్తే తనపై 50 కేసులు పెట్టుకోవచ్చని... అవసరమైతే అరెస్ట్ కూడా చేయవచ్చన్నారు. తానే స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయేవాడినన్నారు. కానీ నా ఇంట్లోకి వచ్చి నా ఏకాగ్రతను చెడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.**నా బిడ్డే నా ప్రశాంతతను చెడగొడుతున్నాడు** తన బిడ్డే తన ప్రశాంతతను చెడగొడుతున్నాడని ఆరోపించారు.నా బిడ్డతో ఏదో ఒకరోజు సఖ్యత కుదురుతుందని,కుటుంబ సభ్యులం కూర్చొని మాట్లాడుకుంటామన్నారు. కుటుంబ సభ్యుల గొడవలకు మధ్యవర్తులు అవసరం లేదని స్పష్టం చేశారు. తాను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని... కానీ అన్నీ మరిచిపోయి తాను కొట్టిన విషయమే మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను కొట్టింది వాస్తవమేనని... అసత్యమేమీ కాదన్నారు.

## పనిచేయని ధరణి పోర్టల్

తెలంగాణ రాష్ట్రంలో సాగు భూముల రిజిస్ట్రేషన్లలో కీలకంగా వ్యవహరిస్తున్న ధరణి పోర్టల్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. డేటాబేస్ వర్షన్ అప్‌గ్రేడ్ కారణం చేత తాత్కాలికంగా ధరణి పోర్టల్ సేవలను నిలిపివేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ నెల(డిసెంబర్) 16వ తేదీ ఉదయం వరకు పోర్టల్ డేటాబేస్ అప్‌గ్రేడ్ వల్ల సమస్య కలుగుతుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.16వ తేదీ ఉదయం నుంచి మళ్లీ యథావిధిగా ధరణి పోర్టల్ సేవలు కొనసాగుతాయని తెలిపాయి. నెల రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ నిర్వాహణను విదేశాలలో ఉండే కంపెనీ నుంచి ఎన్ఐసీకి బదలాయింపు చేసింది. ఈ ప్రక్రియ దాదాపు నెల రోజులుగా జరుగుతోంది. ఇది తుది దశకు చేరుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రిజిస్ట్రేషన్ స్లాట్స్ బుక్ చేసుకోవాలని తెలిపారు.

ధరణి యాప్, ఆర్వోఆర్-2024 చట్టం : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్‌లో మార్పులు చేస్తామని ప్రకటించింది. ఈ దిశగా చర్యలు ప్రారంభించింది. గతంలో రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో చాలా అవకతవకలు జరిగాయని, చాలా మంది రైతులు భూములు కోల్పోయారని హస్తం నేతలు ఆరోపించారు. ఆ సమస్యలు లేకుండా వెబ్‌సైట్‌లో మార్పులతో పాటు పోర్టల్ నిర్వహణను ఈ నెల(డిసెంబర్) ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 2020 ఆర్వోఆర్ చట్టంలో లోపాలను సరిదిద్ది 2024 ఆర్వోఆర్ చట్టం తెస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే పోర్టల్ డేటాబేస్ అప్‌గ్రేడ్ జరుగుతోందని తెలుస్తోంది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918